భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి

వరంగల్ ఎంపీ కడియం కావ్య

సభలో మాట్లాడుతున్న ఎంపీ కడియం కావ్య

భూపాలపల్లి రూరల్, జూలై 10 : భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. బుధవారం పట్టణంలోని కుందూరుపల్లి ఏఎస్ఆర్ గార్డెన్స్‌లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధ్యక్షతన వరంగల్ ఎంపీ విజయోత్సవ అభినందన సభ నిర్వహించగా కావ్య హాజరై మాట్లాడారు. భూపాలపల్లి నియోజకవర్గానికి రైల్వే లైన్, కేంద్రీయ విద్యాలయం, భూపాలపల్లి- హైదరాబాద్ హైవేలో ఇండస్ట్రీయల్ కారిడార్, ఎకనామికల్ కారిడార్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోదీలో ఓ నియంతను చూశానని, మణిపూర్ సమస్యలపై మాట్లాడేందుకు ఎంపీలకు అవకాశం ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే జీఎస్ఆర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన భూపాలపల్లిని అభివృద్ధి చేయాలని ఎంపీని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఉచిత కరెంట్, రూ.500కే వంట గ్యాస్ ఇచ్చిందని, త్వరలో నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లు అందించబోతున్నదని తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, ఓబీసీసెల్ జాతీయ కో ఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, రాష్ట్ర నాయకుడు రాంనర్సింహారెడ్డి పాల్గొన్నారు.

‘రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్’

దీక్షలో పాల్గొన్న బీజేపీ నాయకులు

ములుగురూరల్, జూలై 10 : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలులో కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ మోసం చేస్తుందని మాను కోట మాజీ ఎంపీ సీతారాంనాయక్ అన్నారు. బీజేపీ కిసాన్‌మోర్చ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన రైతు సత్యాగ్రహ దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. వానకాలం సీజన్ ప్రారంభమై నెల రోజులు అయినా రైతు భరోసా హామీని నెరవేర్చలేదన్నారు. సబ్ కమిటీలు, అభిప్రాయాల సేకరణ పేరుతో కాలం వెల్లదీయడం దుర్మార్గమని తెలిపారు. రూ.2లక్షల రుణమాఫీపై రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బలరాం, కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాడి రామరాజు, నాయకులు కృష్ణాకర్‌రావు, సురేందర్, రమేశ్, జవహర్‌నాయక్, గాదం కుమార్, జితేందర్‌రావు, రవిరెడ్డి, ఎల్కతుర్తి శ్రీహరి పాల్గొన్నారు.

‘లేబర్ చట్టాలను వెంటనే రద్దు చేయాలి’

కేంద్రానికి వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న నాయకులు

కృష్ణ కాలనీ, జూలై 10 : కార్మికుల పొట్ట కొట్టేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త లేబర్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా జాయింట్ సెక్రటరీ ఆకుదారి రమేశ్ డిమాండ్ చేశారు. కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవాం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపేయాలని, నేషనల్ మానిటైజేషన్ పైపులన్నీ రద్దు చేసి, సింగరేణికి నేరుగా గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26లు నిర్ణయించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 73వ షెడ్యూల్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ రవికుమార్, రాజేందర్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు కొండలక్ష్మి, కుమారి స్వరూప, రమ, సఫియా, లత, బక్కమ్మ, జ్ఞానేశ్వరి, శంకర్, సుభాన్, అబ్బాస్ పాల్గొన్నారు.

ఆదివారంపేటలో పోలీసుల కార్డన్ సెర్చ్

కాటారం, జూలై 10 : మండలంలోని ఆదివారంపేట జీపీ పరిధిలో బుధవారం రాత్రి పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సీఐ నాగార్జునరావు నేతృత్వంలో కాటారం, మహాముత్తారం, కొయ్యూర్ ఎస్సైలు అభినవ్, హరిశేఖర్, మహేందర్, నరేశ్ ఆధ్వర్యంలో సివిల్, సీఆర్పీఎఫ్ బలగాలు విస్తృత తనిఖీలు చేపట్టాయి. నంబర్ ప్లేట్ లేని, సరైన పత్రాలు లేని పది బైక్‌లను పట్టుకుని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ|| తరి పొలము, 10ఎ|| రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం||, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323325

PLOT FOR SALE

★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323326

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నలంద గోల్డెన్ ఆఫర్

★ఓపెన్ 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, PG. అక్టోబర్ పరీక్షల్లో 100% పాస్ గ్యారంటీ, 10th, ఇంటర్ ఫెయిల్ అయితే రీకౌంటింగ్ ద్వారా పాస్. ఫైన్‌తో అడ్మిషన్స్ కలవు. Ph: 8019383310.
NT-325878

CHANGE OF NAME

★I, AKKARAJU SAROJINI SWARAJYALAXMI, W/o. AKKARAJU SURYA PRAKASH RAO, R/o. H.No. 13-2-255/1, Mattewada, Warangal, T.S.,-506002, India, have Changed my Surname & Name to KARANAM SAROJINI and solemnly declare.
NTW-00

CHANGE OF NAME

★I, LINGAMPALLY MANJULA (New Name), previously called LINGAMPALLI MANJULA (Old Name), and residing at H.No. 2-6-1085, KLN Reddy Colony, Hanamkonda, Hanumakonda District- 506 001, T.S, India, and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సీజనల్ వ్యాధుల నియంత్రణకు సర్వే చేయాలి

- **భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**
- **అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, జూలై 10 : సీజన్ వ్యాధుల నియంత్రణకు ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం కలెక్టరేట్ నుంచి పన మహోత్సవం, మహిళా శక్తి, విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతు పనులు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ పై పంచాయతీరాజ్, వైద్య, విద్య తదితర అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, ఎక్కడైనా వ్యాధులు ప్రబలితే తక్షణమే వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. నీరు, కల్తీ ఆహారంతో డయేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయని, గ్రామ, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సంక్షేమ హాస్టళ్లల్లో ప్రత్యేక అధికారులు పారిశుధ్యం, ఆహార తనిఖీలు చేపట్టాలని, ప్రతి వారం వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని, వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ప్రతి శుక్రవారం ప్రతి కుటుంబం డ్రై డే నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలన్నారు. మండలస్థాయిలో ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో, మండల ప్రత్యేక అధికారులు సమావేశం నిర్వహించాలని స్పష్టం చేశారు. గర్భిణులను గుర్తించి 15 రోజులు ముందుగానే దవాఖానలకు తరలించాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో అవెన్యూ డ్రైవ్ చేపట్టాలని, మండలాల వారీగా కేటాయించిన మొక్కలు నాటి ప్రతి మొక్కకు జియో టాకింగ్ చేయాలని సూచించారు. మండలంలో ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని నూటికి నూరు శాతం మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాలన్నారు. ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేయాలని, మండల స్పెషల్ ఆఫీసర్లతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జడ్పీ సీఈవోకు సూచించారు. మహిళా శక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. మొత్తం 13 రకాలు యూనిట్లతో మహిళలు వ్యాపారం చేయడానికి అవకాశం కల్పించారని తెలిపారు. జిల్లాలో 2,807 మంది మహిళలను గుర్తించాల్సి ఉందని, వ్యాపారాలు నిర్వహించి అభివృద్ధి చెందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. వీసీలో డీపీవో నారాయణ, డీఎంహెచ్‌వో మధుసూదన్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ ఈఈ దిలీప్, డీఈవో రాజేందర్ పాల్గొన్నారు.

రైతులు భూములు అప్పగించడం లేదు

సీఎం వీసీలో కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ : జాతీయ రహదారుల నిర్మాణంలో రైతుల నుంచి ఆటంకాలు వస్తున్నాయని, ప్రభుత్వం ఇచ్చే పరిహారానికి వారు సంతృప్తి చెందక భూములు అప్పగించడంలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కలెక్టర్ రాహుల్‌శర్మ వివరించారు. బుధవారం సీఎం రేవంత్ సచివాలయం నుంచి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీఎస్ శాంతికుమారితో కలిసి జాతీయ రహదారులకు భూ సేకరణ ప్రక్రియపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూపాలపల్లి నుంచి కలెక్టర్ రాహుల్‌శర్మ హాజరై మాట్లాడారు. టేకుమట్ల, మొగళ్లపల్లి, చిట్యాల మండలాల్లో 25కిలోమీటర్ల మేర జాతీయ రహదారి నిర్మాణానికి 130.5 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉందని తెలిపారు. భూ సేకరణకు పరిహారంతో రైతులు సంతృప్తి చెందక భూములు అప్పగించడం లేదన్నారు. రైతులతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జాతీయ రహదారుల అధికారులను భాగస్వామ్యం చేస్తూ, సరైన ఆధారాలతో ఆర్బిట్రేషన్ అవార్డు పాస్ చేస్తామని, జూలై నెలాఖరు నాటికి ఆర్బిట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి సవరించిన అవార్డులు జారీ చేస్తామన్నారు. ఆర్బిట్రేషన్ ప్రకారం పరిహారం విడుదల చేసిన 10రోజుల్లో భూమి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగిస్తామని కలెక్టర్ తెలిపారు. సిరొంచ నుంచి మహదేవపూర్ వరకు రహదారి నిర్మాణానికి అవసరమైన 20.909 హెక్టార్ల అటవీ భూమికి ప్రత్యామ్నాయంగా సీఏ భూమి కేటాయింపునకు రెవెన్యూ, అటవీ, జాతీయ రహదారుల ఇంజినీరింగ్ అధికారులు సంయుక్త సర్వే చేసి అటవీశాఖకు అప్పగిస్తామన్నారు. వీసీలో అటవీశాఖ అధికారి వసంత, అదనపు కలెక్టర్ వెంకట్‌ేశ్వర్లు, జాతీయ రహదారుల ఈ ఈ మనోహర్, ఆర్డీవో మంగీలాల్, భూ సేకరణ విభాగం తహసీల్దార్ అధికారులు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్‌డీవో వసుమతి

వన మహోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

అడిషనల్ డీఆర్‌డీవో వసుమతి

కాటారం, జూలై 10 : వన మహోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అడిషనల్ డీఆర్‌డీవో(ఈజీఎస్) వసుమతి అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఈజీఎస్ పనులపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో వన మహోత్సవం, మొక్కలు నాటడానికి గుంతలు తవ్వకం, ఇంటింటా మొక్కల పంపిణీ, ఉద్యాన మొక్కల పెంపకం, గుడ్ గవర్నెన్స్ పారా వింటర్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాబు, ఎంపీవో ఉపేంద్రయ్య, ఏపీవో వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్, మనోజ్, రవళి, రవి, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, జూలై 10 : సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన ఉంటేనే నేరాల నియంత్రణ సాధ్యమని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించే పోస్టర్లను ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అనధికార లింకులకు స్పందించొద్దన్నారు. ఆధార్, బ్యాంకు, వ్యక్తిగత వివరాలు ఎవరికీ వెల్లడించొద్దని సూచించారు. సైబర్ క్రైమ్ బారిన పడితే వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బు రికవరీ చేసే అవకాశం ఉందని తెలిపారు. సైబర్ నేరాలు జరిగిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో, 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు, ఎన్ సీఆర్ పీ పోర్టల్‌లో గానీ ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాశ్‌బాబు, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు సంపత్‌రావు, రామ్మోహన్‌రెడ్డి, సైబర్ క్రైమ్ సిబ్బంది స్వామిగౌడ్, అనిల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

గోవిందరావుపేట, జూలై 10 : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించివారి ఉన్నతికి కృషి చేయాలని ఏటీడీవో దేశిరామ్‌నాయక్ అన్నారు. మండలంలోని కర్లపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలలో ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. హెచ్ఎం కల్తి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్నదమ్ముల గొడవలో ఒకరిపై కేసు నమోదు

ములుగురూరల్, జూలై 10 : అన్నదమ్ముల గొడవలో బుధవారం ఒకరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన అజ్మీరా సాంబు తన భూమిని అదే గ్రామానికి చెందిన హట్కర్ రూప్‌సింగ్‌కు కౌలుకు ఇచ్చాడన్నారు. ఈ క్రమంలో సాంబు సోదరుడు అజ్మీరా లింబు భూమిని దున్ననివ్వకుండా అడ్డుకోవడంతో పాటు సాంబు ఇంట్లో కిరాయికి ఉన్న మరో వ్యక్తిని ఇల్లు ఖాళీ చేయాలని బెదిరించి నల్లా కనెక్షన్‌ను కట్ చేశాడని తెలిపారు. సాంబు ఫిర్యాదు మేరకు లింబుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

రామప్పను సందర్శించిన రైల్వే ఎస్పీ

రామప్ప శిల్పకళను తిలకిస్తున్న రైల్వే ఎస్పీ చందనాదీప్తి

వెంకటాపూర్, జూలై 10 : మండలంలోని రామప్ప దేవాలయాన్ని రైల్వే ఎస్పీ చందనాదీప్తి ఐపీఎస్ బుధవారం సందర్శించారు. ఆలయ అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ శిల్పకళ అద్భుతంగా ఉందన్నారు. అనంతరం రామప్ప చెరువులో బోటింగ్ చేశారు. వారి వెంట ఎస్సై సతీశ్, పోలీసులు, రైల్వే అధికారులు, సిబ్బంది ఉన్నారు.

వరదలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తహసీల్దార్ రవీందర్

తాడ్వాయి : గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్

తాడ్వాయి, జూలై 10 : ప్రస్తుత వర్షాకాలంలో వచ్చే వరదలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రవీందర్ సూచించారు. మండలంలోని ముంపు గ్రామమైన కాల్వపల్లిని గురువారం ఎంపీవో శ్రీధర్‌తో కలిసి ఆయన సందర్శించారు. తూములవాగు వరద ఉధృతిని పరిశీలించారు. గత సంవత్సరం గ్రామం మొత్తం ముంపునకు గురై ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. అలాంటి నష్టాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాలు కురిసే సమయంలో వాగుల ఉధృతిని గమనించి పరిస్థితులు తీవ్రంగా ఉంటే గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బస చేయాలన్నారు. అందుకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేశామని తహసీల్దార్ తెలిపారు.

సహాయక చర్యలపై అవగాహన

వాజేడు : మండలంలోని టేకులగూడెం గ్రామంలోని పాఠశాల వద్ద బుధవారం స్థానిక తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్ పర్యవేక్షణలో వరదలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్‌డీఆర్ఎఫ్ బృందంతో కలిసి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వరదలపై ఎలా అప్రమత్తంగా ఉండాలో వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

‘నాబార్డు మాతోట’ కార్యక్రమం ప్రారంభం

వెంకటాపురం(నూగూరు): మండల పరిధిలోని పాత్రాపురం రైతు వేదిక ఆవరణలో నాబార్డు సహకారంతో వన సమాఖ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మాతోట కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. ముందుగా రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం నాబారు డీడీఎం రవితైతన్య మాట్లాడుతూ నాబార్డు ఆర్థిక సాయంతో మండలంలోని పాత్రాపురం, టేకులబోరు, ఎదిర, యాకన్నగూడెం, సూరవీడు గిరిజన గ్రామాల్లో 450ఎకరాల్లో మాతోట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్‌కుమార్, వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీధర్, జిల్లా హార్టికల్చర్ అధికారి లావణ్య, ఏఈవో శ్యామ్, ప్రియాంక ఉన్నారు.

ఒకరిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

ములుగురూరల్, జూలై 10 : కులం పేరుతో దూషించిన వ్యక్తిపై బుధవారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. దేవగిరిపట్నం గ్రామానికి చెందిన వాంకుడోత్ రాజమ్మ భూమిని అదే గ్రామానికి చెందిన సానికొమ్ము అంజిరెడ్డి, సుబ్బమ్మ సాదాబైనామాలో వారి పేరుపై ఎక్కించుకున్నారన్నారు. ఈ విషయమై ఈ నెల 7న అడిగేందుకు వెళ్లిన రాజమ్మను అంజిరెడ్డి, సుబ్బమ్మ కులం పేరుతో దూషించారని తెలిపారు. దీంతో అవమానభారం భరించలేక రాజమ్మ అదేరోజు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బాధితురాలి కుమారుడు అశోక్ ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం

మల్హర్, జూలై 10 : తాడిచర్ల పాఠశాల విద్యార్థుల సౌకర్యం ఏఎమ్మార్ కంపెనీ సమకూర్చిన బస్సును మాజీ ఎంపీపీ మల్ల హల్‌రావు బుధవారం ప్రారంభించారు. కంపెనీ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ నిధుల ద్వారా బస్సును అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మల్లహల్‌రావు, హెచ్ఎం మల్క భాస్కర్‌రావు తెలిపారు. యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

గిరిజన చట్టాలను అమలు చేయాలి

వెంకటాపురం(నూగూరు), జూలై 10 : ఏజెన్సీలో గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో తహసీల్దార్ వీరభద్రప్రసాద్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు రేగ గణేశ్ మాట్లాడుతూ మండలంలో వలస గిరిజనేతరులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటకృష్ణ, చింత మోహన్ పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థిక సాయం

శివాజీకి నగదు అందిస్తున్న సీఐ శ్రీనివాస్

ఏటూరునాగారం, జూలై 10 : జూర్డన్ దేశంలో ఈనెల 14నుంచి 25 వరకు జరిగే జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీకి ఎంపికైన కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన హ్యాండ్ బాల్ క్రీడాకారుడు బొమ్మరాజు శివాజీకి ఆర్థిక సాయం అందించేందుకు దాతలు ముందుకు వచ్చారు. రూ.55వేలు స్థానిక సీఐ శ్రీనివాస్ బుధవారం సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శివాజీకి అందించారు. గత నెలలో రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగిన ఇండియన్ ట్రయల్స్‌లో పాల్గొన్న శివాజీ రాష్ట్రం నుంచి ఎంపికైనట్లు కోచ్ కుమారస్వామి తెలిపారు. జూర్డన్ దేశం వెళ్లే స్థోమత లేకపోవడంతో సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షుడు పెండ్యాల ప్రభాకర్ స్థానిక సీఐ శ్రీనివాస్, ఎన్ఆర్ఐ వినయ్, మడుగూరి నాగేశ్వర్‌రావు, నామకరం చందు, మహబూబాబాద్ సీఐ దేవేందర్‌లు ఈ ఆర్థిక సాయం అందించారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

ములుగు, జయశంకర్ జిల్లా తహసీల్ల వద్ద ఆందోళన

ఏటూరునాగారం/వాజేడు/ ములుగు రూరల్/ మంగపేట/ కన్నాయిగూడెం/ చిట్యాల/ మహదేవపూర్/మహాముత్తారం, జూలై 10 : సీఐటీయూ దేశవ్యాప్త ధర్నాలో భాగంగా బుధవారం వివిధ కార్మిక సంఘాలు జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనకు దిగారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని సీఐటీయూ అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున నినాదాలు చేశాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా అన్యాయం చేయాలని చూస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిలిపివేసి సింగరేణికి నేరుగా గనులను కేటాయించాలన్నారు. కనీస వేతనాలతోపాలు పలు డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేశారు.

కన్నాయిగూడెం: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, సీఐటీయూ నాయకులు

బొగ్గు బ్లాకులను వేలం వేస్తే ఊరుకునేది లేదు

సీపీఐ కౌన్సిలర్ భూలక్ష్మి

భూపాలపల్లి రూరల్, జూలై 10 : బొగ్గు బ్లాకులను వేలం వేస్తే ఊరుకునేది లేదని సీపీఐ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి శ్రావణపల్లి బొగ్గు బ్లాకును వేలం వేయడాన్ని ఖండిస్తూ భూపాలపల్లి జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష నాల్గో రోజుకు చేరింది. బుధవారం కేటికే-6 ఇంక్లైన్ గనిపై పిట్ కమిటీ సభ్యులు, ఏఐటీయూసీ కార్యకర్తలు, కార్మికులు దీక్షలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా సీపీఐ వార్డు కౌన్సిలర్ భూలక్ష్మి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి కుడిదల వెంకటేష్, బ్రాంచ్ కమిటీ మెంబర్ నూకల చంద్రమౌళి, సత్యనారాయణ, ఫిట్ సెక్రటరీ శ్రీను, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గణేశ్, సత్యనారాయణ, రాంబాబు, సేఫ్టీ, మైన్స్ కమిటీ సభ్యులు, షిఫ్ట్ ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

చింతగండి చెరువు కాల్వ, రహదారి ఆక్రమణ

మహదేవపూర్, జూలై 10 : సూరారం, లక్ష్మీపురం శివారు చింతగండి చెరువు ఆయకట్టు పరిధిలోని కాల్వ, రహదారి ఆక్రమణకు గురవడంతో తమకు సాగు నీళ్లు అందక తీవ్ర